RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక


వరంగల్ | శనివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 70 | ఫిబ్రవరి 1, 2025 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ.. నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379



# తప్పు చేస్తే చర్యలుండవా?

"బాధితుల ఫిర్యాదుపై మూడేండ్లు విజిలెన్స్ విచారణ పూర్తయి, సీసీఎల్ఏ స్వయంగా డీఎస్ వెంకన్నకు 2024 నవంబర్‌లో షోకాజ్ నోటీసులు అందజేశారు. పది రోజుల్లో వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. అయితే, సదరు అధికారి వివరణ ఇచ్చారా?.. లేదా? అనేది తెలియదు. అసలు ఆ ఆఫీసర్‌ను వెనక ఉన్నదెవరు.. ఆరోపణలపై విచారణకు ఇంత కాలం తాత్సారం చేయడంలో అర్థముందా?"

- తహశీల్దార్..రూల్స్‌కు విరుద్ధంగా విరాసత్ చేశారా..లేదా !
- తూతూ మంత్రంగా షోకాజ్ నోటీసులు మాత్రమేనా..?
- సదరు అధికారిపై తదుపరి యాక్షన్ ఉండేనా..? ఉత్త కథేనా?
- అసలు వెంకన్న వెనక ఉన్నదెవరు?.. ఎందుకీ తాత్సారం
- ఉన్నతాధికారులు ఈ విషయమై దృష్టి సారించాలని బాధితుల వేడుకోలు

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**

వ్యవస్థలో జవాబుదారీతనం ఉంటేనే ఆ వ్యవస్థ పట్ల ప్రజలకు నమ్మకం అంటుంది. కానీ, అందుకు విరుద్ధమైన పరిస్థితులుంటే 'అసలు వ్యవస్థ ఉండి ఏం లాభం? ఎందుకు వ్యవస్థను గౌరవించాలి' అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతుంటాయి. అధికారి తప్పు చేశారా? లేదా తేల్చే క్రమంలో స్వయంగా ఆ శాఖ ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేయగా, అసలు తప్పు జరిగిందా.. లేదా అనేది తేల్చకపోవడంతో పాటు సదరు అధికారిపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తుండటంతో వ్యవస్థపైన ఈ రకమైన సందేహాలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డీఎస్ వెంకన్న నెక్కొండ తహశీల్దార్‌గా పని చేసిన సమయంలో అక్రమంగానే కాక చట్ట విరుద్ధంగా తమ భూమిని ఇంకొకరి పేరు మీదకు విరాసత్ చేశారని బాధితులు పేర్కొంటున్నారు. ఈ విషయమై సదరు అధికారిపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్‌కు దీనిపై ఆధారాలతో ఫిర్యాదు చేశారు.

### ఏండ్లు గడుస్తున్నా ఫిర్యాదుపై విచారణ ముందుకు సాగలేదు..!

స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న గతంలో(2019-2023 వరకు) నెక్కొండ తహశీల్దార్‌గా పని చేసిన టైంలో మండల పరిధిలోని దీక్షకుంట గ్రామానికి చెందిన మడత ఉప్పల లక్ష్మికి చెందిన భూమిని అక్రమంగా లావణ్యకు విరాసత్ చేశారని లక్ష్మితో పాటు ఆమె కుటుంబ సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు. 1.20 ఎకరాలను ఎలాంటి

మిగతా 4వ పేజీలో..




---

శ్రీ జ్ఞాన సరస్వతి దేవి పీఠంలో ఫిబ్రవరి 2న

## బీజాక్షర లేఖనము

ఫిబ్రవరి 3న అక్షర అభ్యాసం

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



సరస్వతీ అమ్మవారి జన్మదినోత్సవమైన వసంత పంచమి ఉత్సవానికి శ్రీ జ్ఞాన సరస్వతి దేవి పీఠం సిద్ధమవుతుంది. ఏటా మాఘశుద్ధ పంచమి రోజున నిర్వహించనున్న ఈ వేడుకకు పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వరంగల్ నగరంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి పీఠములో శ్రీ పంచమి వసంత పంచమి మహోత్సవాలు ఫిబ్రవరి 2 నుంచి ఫిబ్రవరి 3 వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లుగా ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ తెలిపారు. ఫిబ్రవరి 2న మధ్యాహ్నం మహా సరస్వతి పూర్ణాభిషేకము, సరస్వతి హోమము సాయంత్రం అమ్మవారికి చేసిన అభిషేకం తేనెతో పిల్లల నాలుక పై బీజాక్షర లేఖనము రాయడం జరుగుతుందని అన్నారు. ఫిబ్రవరి 03న ఉదయం 4గంటల నుంచి అక్షర అభ్యాసం చేయడం జరుగుతుందని చెప్పారు.కావున భక్తులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

---

ఇంటర్ విద్యార్థినిది..

సదరు విద్యార్థిని తల్లిదండ్రుల ఆరోపణలు

## ఆత్మహత్య కాదు.. హత్య?

- యువకుడు.. మర్డర్ చేసి సూసైడ్‌గా చిత్రీకరించారా?
- మృతురాలి శరీరంపై 'ఉరి' ఆనవాళ్లు లేకపోవడం వెనక అనుమానాలు
- లోతైన ఎంక్వయిరీతోనే అసలు విషయం బయటకు..



**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**

హన్మకొండ జిల్లా పరిధిలోని గోపాల్‌పూర్‌లో తండ్రికి ఇంట్లో యువకుడితో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడి అవమానభారంతో ఇంటర్ విద్యార్థిని సూసైడ్ చేసుకున్న ఘటనలో.. విద్యార్థిని తల్లిదండ్రుల ఆరోపణలతో కేసు కొత్త మలుపులు తిరుగుతోంది. 23 జనవరి, 2024న ఓ యువకుడు తమ కూతురిని ప్రేమించాలని ఒత్తిడి చేస్తూ.. ఫోన్స్, మెసేజెస్ చేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేశారని విద్యార్థిని తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పుడు సదరు యువకుడికి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ క్రమంలో మళ్లీ అమ్మాయిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయబోనని, చేస్తే దానికి పూర్తి బాధ్యత తానే వహిస్తానని ఒప్పుకుంటూ యువకుడు ఒప్పంద పత్రం కూడా రాసిచ్చాడు. దాంతో ఇక తమ కూతురు సేఫ్‌గానే ఉంటుందని తల్లిదండ్రులు భావించారు. కాగా, ఏడాది తర్వాత.. జనవరి 28, 2025న, సదరు యువకుడు మళ్లీ విద్యార్థిని వద్దకు రావడం.. అదే రోజు సదరు విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. అయితే, తమ కూతురు మరణానికి కారణం ఆ యువకుడే అని మృతురాలి తల్లిదండ్రులు బలంగా ఆరోపిస్తున్నారు. తమ కూతురు ఒంటరిగా ఉందని తెలుసుకున్న యువకుడు ఇంటికి వచ్చి హత్య చేసి ఆత్మహత్యగా సృష్టించాడని ఆరోపిస్తున్నారు. తన కూతురు ఆత్మహత్య చేసుకునే అంత పిరికి కాదని, కనీసం ఆత్మహత్య చేసుకున్నట్టు ఆనవాళ్లు లేవని తెలిపారు. అంతేగాకుండా సదరు యువకుడిని తాను గాయపరచలేదని మృతురాలి తండ్రి స్పష్టం చేశారు. ఉరికి సంబంధించిన ఇతర ఆధారాలు లభించకపోకవడంతో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు లోతుగా విచారణ చేస్తేనే.. ఈ కేసు విషయమై రకరకాల ఊహాగానాలకు చెక్ పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

---



వేద న్యూస్ తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న తహసిల్దార్ సత్యనారాయణ, మినిమం వేస్ బోర్డ్ మెంబర్ బాసాని చంద్రప్రకాష్

పాఠకుల మన్ననలను పొందుతున్న

## వేద న్యూస్ పత్రిక

**క్యాలెండర్ ఆవిష్కరణలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్సై జక్కుల పరమేశ్వర్**

**వేద న్యూస్, శాయంపేట :**

అతి తక్కువ కాలంలోనే వేద న్యూస్ తెలుగు దినపత్రిక పాఠకుల మన్ననలను పొందుతుందని శాయంపేట తహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు మెంబర్ బాసని చంద్ర ప్రకాష్, పోలీస్ స్టేషన్లో ఎస్సై జక్కుల పరమేశ్వర్ వేద న్యూస్ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేద న్యూస్ శాయంపేట రిపోర్టర్ ప్రమోద్ సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వేద న్యూస్ దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. వేద న్యూస్ నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురిస్తున్నారని తహసిల్దార్, ఎస్సైలు ప్రశంసించారు.కార్యక్రమంలో రెవిన్యూ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



'వేద న్యూస్' తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న జక్కుల ఎస్సై పరమేశ్వర్..

---

## తెలంగాణ ఉద్యమ కెరటం గద్దర్

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

**వేద న్యూస్,భూపాలపల్లి :**

తెలంగాణ ఉద్యమ కెరటం గద్దర్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గద్దర్ జయంతి సందర్భంగా భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. తన కలం, గళంతో గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదారని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తిన గొంతుక గద్దర్ అని స్మరించుకున్నారు. గద్దర్ జయంతిని ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు, వారి పేరుతో అవార్డు నెలకొల్పి ప్రతి ఏటా కవులు, కళాకారులు, సినీ ప్రముఖులకు ప్రదానం చేయాలని నిర్ణయించిన విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూపాలపల్లి మంజూరునగర్ సెంటర్లో గద్దర్ విగ్రహాన్ని వారి వర్ధంతి(ఆగష్టు 6)నాటికి ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.



# టెన్త్ పరీక్షలకు అంతా సిద్ధం

## సర్కారీ స్కూళ్లలో అడిషనల్ క్లాసులు

వరంగల్ : తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. పరీక్షలను దృష్టిలో పెట్టుకొని వారికి సాయంత్రం వేళల్లో స్నాక్స్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ పథకం ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి రానుంది. ఫిబ్రవరి ఒకటి నుంచి మార్చి 20 వరకు సాయంత్రం వేళల్లో పిల్లలకు స్నాక్స్ ఇస్తారు. దాదాపు 38 రోజుల పాటు ఈ పథకం అమలులో ఉంటుంది. పరీక్షల వేళ పిల్లలకు స్టడీ అవర్స్ ఉంటాయి. సాయంత్రం ఇంటికి వెళ్లి స్నాక్స్ తినే టైంలో స్కూల్‌లో ఉంటున్నారు. అందుకే వారికి స్నాక్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే మెనూ ఏంటన్నది మాత్రం తెలియడం లేదు. దీన్ని కూడా మధ్యాహ్నం భోజనం వండే వాళ్లకే ఇస్తారా లేకుంటే పూర్తి బాధ్యత ఉపాధ్యాయులకే అప్పగిస్తారా అనేది తేలాల్సి ఉంది. మార్చి 21వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 2 వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. రోజూ ఉదయం 9.30 కి మొదలయ్యే పరీక్షలు మధ్యాహ్నం 12.30కి ముగుస్తాయి. ఈ పరీక్షల్లో కూడా ప్రభుత్వం కీలక మార్పులు చేర్పు చేసింది. గ్రేడింగ్ విధానంతోపాటు ఇంటర్నల్ మార్కుల పద్ధతిని కూడా తీసిపాేసింది. అంటే ఈసారి జరిగే పరీక్షలు పూర్తిగా వంద మార్కులకు జరగనున్నాయి. మరో వైపుతెలంగాణలో పదోతరగతి విద్యార్థులకు ప్రీ-ఫైనల్ పరీక్షల తేదీలను పాఠశాల విద్యాశాఖ ఖరారు చేసింది. ఈ మేరకు జనవరి 23న పరీక్షల షెడ్యూల్‌ను విడు దల చేసింది. ప్రకటించిన షెడ్యూలు ప్రకాకం విద్యార్థులకు మార్చి 6 నుంచి ప్రీ-ఫైనల్ పరీక్షలు ప్రారంభం కానున్నా యి. మార్చి 15తో పరీక్షలు ముగియ నున్నాయి. ఆయాతేదీల్లో ప్రతిరోజు మ ధ్యాహ్నం 1.15 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పరీక్షలు కొనసాగ నున్నాయి. అయితే ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను మాత్రం గంటన్నర వ్యవధిలోనే నిర్వహించను న్నారు. ఇక పదోతరగతి వార్షిక పరీక్షలను మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

ప్రీ ఫైనల్ పరీక్షల తేదీలివే..

మార్చి 6: ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 7: సెకండ్ లాంగ్వేజ్
మార్చి 10: థర్డ్ లాంగ్వేజ్
మార్చి 11: మ్యాథమేటిక్స్
మార్చి 12: ఫిజికల్ సైన్స్
మార్చి 13: బయోలాజిక్ సైన్స్
మార్చి 15: సోషల్ స్టడీస్

మార్చి 21 నుంచి వార్షిక పరీక్షలు

రాష్ట్రంలో పదోతరగతి వార్షిక పరీక్షల షెడ్యూలును ఇప్పటికే విద్యాశాఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 22న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 26న మ్యాథమెటిక్స్, మార్చి 28న ఫిజికల్ సైన్స్, మార్చి 29న బయలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 3న ఓరియంటల్ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 4న ఓరియంటల్ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు దాదాపు 5.50 లక్షల మంది విద్యార్థలు హాజరుకానున్నారు.

పరీక్షల పూర్తి షెడ్యూలు ఇలా..

మార్చి 21: ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు)
మార్చి 22న సెకండ్ లాంగ్వేజ్ (హిందీ)
మార్చి 24న ఇంగ్లిష్
మార్చి 26న మ్యాథమెటిక్స్
మార్చి 28న ఫిజికల్ సైన్స్
మార్చి 29న బయోలాజికల్ సైన్స్
ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్.

ఏప్రిల్ 3న ఓరియంటెల్ సెకండరీ స్కూల్ సర్టిఫికేట్(రూూఅ) విద్యార్థులకు మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్), ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు థియరీ పరీక్ష.
ఏప్రిల్ 4న ఓరియంటెల్ సెకండరీ స్కూల్ సర్టిఫికేట్(రూూఅ) విద్యార్థులకు మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం, అరబిక్)

# డొనాల్డ్ ట్రంప్ కాల్స్..

న్యూఢిల్లీ : అగ్రరాజ్యాం అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20న ప్రమాణం చేసిన డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోదీ జనవరి 27న ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని మోదీ స్వయంగా ఎక్స్‌లో షేర్ చేసుకున్నారు. ఇప్పుడు వైట్‌హౌస్ కూడా కీలక ప్రకటన చేసింది.అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన రిపబ్లిక్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్.. 47వ అధ్యక్షుడిగా జనవరి 20న ప్రమాణం చేశారు. ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జన్మతః పౌరసత్వం రద్దు చేశారు. అక్రమంగా అమెరికాలో ఉంటున్నవారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. ఇక అనేక నిర్ణయాలతో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఐరన్ డోమ్ నిర్మాణానికి కూడా ప్రతిపాదన చేశారు. ఈ క్రమంలో వారం తర్వాత అమెరికా కొత్త అధ్యక్షుడికి భారత ప్రధాని నరేంద్రమోదీఫోన్ చేశారు. కీలక అంశాలపై చర్చలు జరిపారు. ట్రంప్ 2.0 అడ్మినిస్ట్రేషన్‌లో అమెరికా?భారత్ సంబంధాలు మరింత బలపడతాయని మోదీ ఆకాంక్షించారు. రెండోసారి యూఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శ్రేయస్సు, శాంతితోపాటు భద్రత కోసం కృషి చేస్తామని చెప్పారు. వాణిజ్య సమస్యలు, ఇమ్మిగ్రేషన్ విధానాలపై ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ ఇరు దేశాల మధ్య సంబంధాలను ఇవి ప్రభావితం చేసే అవకాశం లేదని తెలుస్తోంది.ట్రంప్‌తో చర్చించిన అంశాలను మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. అమెరికాతో సంబంధాల గురించి అందులో ప్రస్తావించారు. రెండు పక్షాలూ ఉపయోగకరమైన, నమ్మకమైన పార్ట్‌నర్‌షిప్‌ను నిర్మించడానికి కట్టుబడి ఉన్నాయని తెలిపారు. టెక్నాలజీ, వాణిజ్యం, డిఫెన్స్, ఇన్వెస్ట్‌మెంట్, ఎనర్జీ వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునే మార్గాలపై ట్రంప్‌తో చర్చించినట్లు వివరించారు. పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లోని పరిస్థితులు సహా ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను వంచుకున్నారు. త్వరలో ఇద్దరూ కలవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఇక మోదీ, ట్రంప్ చర్చలపై తాజాగా వైట్‌హౌస్ కూడా కీలక ప్రకటన చేసింది. మోదీని అమెరికా పర్యటనకు ఆహ్వానించడంపైనీ చర్చ జరిగిందని తెలిపింది. రెండు దేశాల పరస్పర సహకారం పెంపొందించుకోవడంపై ట్రంప్, మోదీ చర్చించినట్లు అమెరికా అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. అమెరికా తయారు చేసిన ఆయుధాల కొనుగోళ్లను పెంచాల్సిన అవసరాన్ని భారత్‌కు విజ్ఞప్తి చేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. పారదర్శకమైన ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని పెంచాలని కూడా మోదీని ట్రంప్ కోరారని ప్రకటించింది. ఇరు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యంపైనా చర్చించినట్లు వివరించింది. ఈ ఏడాది భారత్‌లో క్వాడ్ సదస్సు నిర్వహణపై మోదీ, ట్రంప్ ఫోన్‌కాల్స్‌లో చర్చించారు. ఫిబ్రవరిలో అమెరికా రావాలని మోదీని ట్రంప్ ఆహ్వానించారు. ఈమేరు ఇద్దరూ వైట్‌హౌస్‌లో చర్చిస్తారని తెలిపింది.

### మన భారతదేశ జాతీయ పక్షిగా అందాల హరివిల్లు లాంటి

# మయూరం ఎంపిక చేసి నేటికి 62 ఏళ్లు

నెమలి చాలా అందమైన పక్షి, నెమలికి చాలా పొడవైన అతి అందమైన రంగురంగుల తోక ఉంటుంది. తన తోకను పూర్తిగా విసనకర్ర మాదిరిగా తెరిచి, నాట్యం చేస్తుంటే నెమలి ఎంతో రాజసంగా కనిపిస్తుంది. జాతీయ పక్షి హోదాకు తగినట్లుగానే కనిపిస్తుంది. 4 అడుగుల పొడవు ఉండే ఈ తోకలో ఆకుపచ్చని ఈకలు వాటి మధ్యలో నీలపు రంగు కళ్ళు, కళ్ళ చుట్టు రాగి మరియు గోధుమ రంగు మిశ్రపు అంచులు ఉంటాయి. నెమలి శరీరం ఆకుపచ్చ, నీలం రంగుల మిశ్రమం లో ఉంటుంది. దీని తల మీద కిరీటం లాంటి పింఛం (కుచ్చు) ఉంటుంది. పొడవాటి తోక మాత్రం మగపక్షికీ ఉండడం మరో విశేషం. ఆడ నెమలి గోధుమ రంగులో ఉండి నీలం, ఆకుపచ్చ మచ్చలు హృదయ భాగంలో కలిగి ఉంటుంది. విశ్వంలోని అందాన్నంతా తనలో దాచుకున్న నెమలిని భారతప్రభుత్వం జాతీయ పక్షిగా ప్రకటించింది. 1963లో జనవరి 31న ఈ ప్రకటన జరిగింది. అంటే నేటికి సరిగ్గా 62ఏళ్లు పూర్తైందన్న మాట.. ఈ సందర్భంగా ఆ మయూరం గురించి కొన్ని విషయాలు తెలుసుకోండి.రానురాను తగ్గుతూ వస్తున్న నెమళ్ల సంఖ్య. 2011తో పోలిస్తే ప్రస్తుతం చాలా తక్కువ సంఖ్యలో జీవిస్తున్న నెమళ్లు. వేటగాళ్ల దెబ్బకు నెలకు దాదాపు 10 నుంచి 20 నెమళ్లు ప్రాణాలు విడుస్తున్నాయి.నెమళ్లు సాధారణంగా అటవీప్రాంతంలో 20సంవత్సరాలు బతుకుతాయి. వీటిని ప్రత్యేక శ్రద్ధతో పెంచితే.. 40 నుంచి 50 సంవత్సరాలు ఢోకా లేకుండా చక్కగా జీవనకాలాన్ని పెంచొచ్చు.కొన్ని నెమళ్లు తెలుపు రంగులోనూ ఉంటాయి. వీటినే శ్వేత మయూరాలంటారు.ఆహారంగా ధాన్యపు గింజలు, పండ్లు, క్రిమికీటకాలు, చిన్నపాములు, పురుగులను తీసుకునే నెమళ్లు.ఆడ నెమళ్లు 96 సెంటీమీటర్ల దాకా పొడవు, 4 కిలోల బరువు ఉంటాయి.మగ నెమళ్లు 2. 12 మీటర్ల పొడవు, 5 కిలోలకు పైగా బరువుంటాయి.ఆడనెమళ్లు రెండేళ్ల నుంచి రోజుకొక గుడ్డు 10రోజుల పాటు పెడతాయి.గుడ్లని పొదగడానికి 30 రోజుల సమయం తీసుకుంటాయి.వేసవిలో మాత్రం నెమలికి ఈకలు రాలిపోవడమే కాకుండా గుడ్లను పొదిగే అవకాశం కూడా ఉండదు. :

# బడ్జెట్ కసరత్తు షురూ..



న్యూఢిల్లీ : ఫిబ్రవరి ఒకటోతేదీన కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు గుడ్‌న్యూస్ వస్తుందా? ఇప్పుడే ఢిల్లీ నుంచి మన గల్లీదాకా ఇదే ఇంట్రస్టింగ్ న్యూస్ ఇదే. మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు చేస్తున్నారు. ఏడాది మీ వేతన సంపాదన 10లక్షల వరకు ఉంటే మీరు ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలోకి రాకపోవచ్చు. అదే సందర్భంలో వార్షికాదాయం 15 నుంచి 20 లక్షల రూపాయలు ఉన్నవారికి 25 శాతం ట్యాక్స్ విధించే యోచన కూడా చేస్తున్నారు. ఈ రెండు నిర్ణయాలను బడ్జెట్‌లో ప్రకటిస్తే, సర్కారీ ఖజానాపై 50వేల కోట్ల నుంచి నుంచి లక్ష కోట్ల రూపాయల భారం పడుతుందని లెక్కలు కూడా తీశారు. మొత్తానికి కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతానికైతే ఏడాదికి ఏడు లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్నవారు ట్యాక్స్ పరిధిలోకి రారు. ఈ పరిమితిని 10 లక్షల రూపాయల పెంచే సాధ్యాసాధ్యాలను లెక్కలమంత్రి అన్వేషిస్తున్నారు.దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్నారు. బడ్జెట్ సమయంలో, ప్రజలు స్టాక్ మార్కెట్‌పై కూడా నిఘా ఉంచారు. మన కేంద్రబడ్జెట్.. ఎన్నో ఆశలు.. మరెన్నో అంచనాలు.. ఇంకెన్నో సంకేతాలతో బడ్జెట్ 2025 రాబోతోంది. ఏ రంగానికి ఎంత కేటాయిస్తారో ఇప్పటికే నిపుణులు ఓ అంచనాకొస్తున్నారు. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం చాలా ముఖ్యమైన మార్పుల దిశగా పయనించవచ్చని తెలుస్తోంది.సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్సైంది. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్నాయి. రెండో విడత సమావేశాలను దాదాపు నెల రోజుల విరామం తర్వాత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు.మొదటి విడత సమావేశాల తొలిరోజు జనవరి 31న లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. ఇక ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2025-26కు సంబంధించి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. నిర్మల సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది 8వసారి. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీయే సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్‌పై కేంద్రం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది.పార్లమెంట్ సెషన్ మధ్యలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, ఫలితాలు వెలువడనుండటంతో ఈ సమావేశాలపై మరింత ఆసక్తి నెలకొంది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, బడ్జెట్‌లో ఢిల్లీ కేంద్రంగా ఎలాంటి ప్రకటనలు చేయకూడదని.. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇక ఈ ఏడాది కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వాటికి పెద్దపీఠ వేసే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరలో బీహార్ ఎన్నికలు జరగనున్నందున, రెండు మిత్రపక్షాలు జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ రెండూ రాష్ట్రానికి కీలకమైన ప్రకటనల కోసం ఆశిస్తున్నాయి. అలాగే.. బడ్జెట్?పై ఆశలు పెట్టుకున్న వేతన జీవులు, రైతులు, కార్మికులు.. కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఎదురుచూస్తున్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పరిమితి పరిధిని కూడా కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తారన్న చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా రైతుల నుంచి కొన్ని డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎంఎస్‌పీపై కేంద్రం ఈదఫా బడ్జెట్‌లో తీపికబురు చెబుతుందన్న ఆశతో రైతాంగం ఉంది. ఈసారి కేంద్రబడ్జెట్ రైతుసంక్షేమంగా ఉండొచ్చని విశ్లేషణలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకుంది రైతాంగం. అన్నదాత ఆదాయాన్ని పెంచడంతో పాటు అనేక కీలకాంశాలు బడ్జెట్‌లో ఉండబోతున్నాయని తెలుస్తోంది.జనాభాలో 45 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ఇది ఉఆఖకి 15 శాతానికి పైగా మాత్రమే దోహదపడుతుంది. ఇందులో వ్యవసాయ వాటా పెంపునకు సంబంధించిన ప్రధాన ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇటీవల, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా రైతుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇందులో రైతులు తమ డిమాండ్లను ముందుకు తెచ్చారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం.. స్థిరమైన ధరల ఆధారంగా భారత వ్యవసాయ రంగం గత ఐదేళ్లలో ఏటా సగటున 4.18 శాతం వృద్ధిని సాధించింది.మరోవైపు దేశంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎస్ఎంపీ కనీస మద్దతు ధరకోసం పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో వేలాదిమంది రైతులు నిత్యం నిరసనలు జరుపుతున్న పరిస్థితి. ప్రభుత్వం కనీస మద్దతు ధరకి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని రైతులు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. బడ్జెట్ నేపథ్యంలో అందరి దృష్టి ఇప్పుడు ఓూఖపైనే ఉంది. అలాగే రానున్న బడ్జెట్‌పై రైతుల్లో కూడా ఆశలు ఉన్నాయి. తక్కువ వడ్డీకే రుణాలు అందజేయాలని రైతులు కోరుతున్నారు. అంతే కాకుండా పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని రెట్టింపు చేసి పన్నులు తగ్గించాలని కోరుతున్నారు. మార్కెట్ సంస్కరణల ద్వారా రైతుల స్థితిగతులను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని? కేంద్ర బడ్జెట్‌లో దేశంలోని రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతున్నారు.రైతు డిమాండ్లపై కేంద్రం ఇప్పటికే దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితికి సంబంధించికూడా గుడ్‌న్యూస్ కేంద్రం చెప్పనుందని టాక్. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా అందించే రుణ పరిమితిని రూ.5లక్షలకు పెంచే అవకాశం ఉంది., రైతులకు ఆపన్న హస్తంగా ఉంటోంది కిసాన్ క్రెడిట్ కార్డ్ . ఈ కార్డు ద్వారా రైతులకు రుణాన్ని పలు దఫాలుగా ఇస్తారు. ప్రస్తుతం ఈ పరిమితి రూ.3 లక్షలుగా ఉంది. అయితే రాబోయే బడ్జెట్ లో ఈ లిమిట్ ను మరో 2 లక్షలు పెంచి మొత్తం 5 లక్షలుగా నిర్ణయించే ఆలోచనలు చేస్తున్నట్టు సమాచారం. ఇది రైతులకు చాలా ఉపయోగపడనుంది. మరీ ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఎంతో సహాయపడుతుంది. దీని ద్వారా గ్రామాల ఆర్థిక వ్యవస్థలోనూ అభివృద్ధి పెరుగుతుంది.వ్యవసాయరంగం అభివృద్ధికి ప్రభుత్వం గత ఏడాది కంటే 15 శాతం అధికంగా రూ.1.75 లక్షల కోట్లు కేటాయించవచ్చని అంచనా. దేశంలో వ్యవసాయోత్పత్తుల సరఫరాను పెంచడంతో పాటు ఎగుమతులపై ఎక్కువ ప్రాధాన్యతను బడ్జెట్ లో ఆలోచించవచ్చు. 2030 నాటికి కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను 50 బిలియన్ డాలర్ల నుంచి 80 బిలియన్ డాలర్లకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక వేతనజీవులూ.. మీకోసమే ఈ వార్త. కేంద్ర బడ్జెట్ అనగానే, మనకేమీ ఉండదని రొటీన్‌గా అనుకోకండి. ఏమో గుర్రం ఎగరావచ్చు అనుకోండి. ఎందుకంటే, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ధమాకా న్యూస్ రెడీ చేస్తున్నారు. బడ్జెట్‌కు ముందే హల్వా టేస్ట్.. మనం కూడా చూడొచ్చని ఢిల్లీ నుంచి కథనాలు గుప్పుమంటున్నాయి.వాస్తవానికి ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రవేశపెట్టే బడ్జెట్లలో మధ్యతరగతికి ఇన్‌కమ్‌ట్యాక్స్ విషయంలో పెద్దగా గుడ్‌న్యూస్‌లు ఉండవు. కానీ దేశంలో ప్రస్తుతం ధరలు పెరుగుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు ఆదాయం కూడా పెద్దగా పెరగడం లేదు. ప్రజల్లో ఉన్న ఈ అసంతృప్తిని చల్లార్చేందుకు, మార్కెట్‌లో డిమాండ్‌ను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా కసరత్తులు చేస్తున్నట్లు గట్టిగానే ప్రచారం జరుగుతోంది. అయితే ఫిబ్రవరి ఒకటి విడుదల ఎలా ఉంటుందన్నది ఇప్పుడు అసలు పాయింట్..!

# 420 హామీలు ఇచ్చి 420 రోజులు గడిపిండ్లు

### -గాంధీ ఆశయాలను నిర్వీర్యం చేస్తున్న రేవంత్ సర్కార్
### -నాడు సీఎం మాటలను నమ్మే వాళ్లే ఈనాడు నవ్వుకుంటాండ్లు
### -మళ్లీ ఆత్మహత్యల తెలంగాణగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
### -అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే పని చేస్తా
### -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని : అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఆ హామీలను అమలు చేయకుండా 420రోజులు గడిపేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో బాగంగా మోసపూరిత మాటలతో పాలన చేస్తున్న రేవంత్ సర్కార్‌కు కళ్లు తెరిపించాలని కోరుతూ గురువారం మంథని పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించి, వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ఆనాడే మహాత్మాగాంధీ స్థాపించిన కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఉండవద్దని చెప్పారని, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్‌కార్యాచరణ గాంధీకి ముందే తెలుసని అన్నారు. ఇవ్వాల గాంధీల పేరు పెట్టుకుని ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కార్మికులు, కర్షకులు, రైతులు ఎవరూ బాగా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీ పేరు చెప్పుకుంటూ ఆయన ఆశయాలను నిర్వీర్యం చేస్తున్నారని, ఈనాడు రాష్ట్ర ప్రజలు ఒక విచిత్రమైన పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అంటే ఒక నమ్మకం ఉండాలని, ముఖ్యమంత్రి అంటే ఒక ధైర్యం ఉండాలని, కానీ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న రేవంత్ సర్కార్‌కు ఒక్కరోజు పరిపాలించే నైతిక హక్కు లేదన్నారు. నాడు ముఖ్యమంత్రి మాట్లాడితే ఏదో మేలు, అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంలో ప్రజలు ఉండేవాళ్లని, కానీ ఈనాడు ముఖ్యమంత్రి మాట్లాడితే నవ్వుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన విమర్శించారు. మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ప్రజలను నమ్మించి 420హామీలకు రూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే గడ్డ మీదనుంచే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని గాంధీని వేడుకుంటున్నానని అన్నారు. 1885డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం అయిందని, స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పార్టీ ఆవిర్భావం రోజున గత ఏడాది డిసెంబర్ 28న రైతులకు రైతు భరోసా వేస్తామని సీఎం ప్రకటించారని కానీ అమలు చేయలేదన్నారు. పథకాల పేర్లకు మాత్రం కొదవలేదు కానీ ఆచరణలో మాత్రం శూన్యమని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరున రైతుకూలీలకు రూ.12 వేలు అందిస్తామని చెప్పి మళ్లీ మోసం చేసిండ్లన్నారు. ఈనాడు ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలో వచ్చి ఇందిరమ్మను, పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని,



రాజ్యాంగాన్ని గౌరవించని పార్టీ దేశంలో ఎక్కడైనా ఉందా అంటే అది తెలంగాణా రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీనేనని ఆయన అన్నారు. మాయమాటలు, సాధ్యం కాని పథకాలను చెప్పి ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పదేళ్ల పాటు ఆత్మహత్యలు లేని తెలంగాణాగా తీర్చిదిద్దుకుంటే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆత్మహత్యల తెలంగాణాగా మార్చారని, 420హామీల పుణ్యాన 410మంది రైతులు, వంద మంది ఆటో డ్రైవర్లు 35మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోగా 55మంది గురుకుల విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్య పాలనలో ప్రాణాలు కోల్పోయారని ఆయన వాపోయారు.ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ నాయకత్వంలో ఆరులక్షలకు పైగా రేషన్‌కార్డులు ఇచ్చాయని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియను చేశామన్నారు. ఆనాడు తాము రేషన్ కార్డులు ఇచ్చామని ఏనాడు గొప్పలు చెప్పుకోలేదన్నారు.కనీసం సీలింగ్ కూడా విధించలేదని, రేషన్ కార్డు కల్గిన కుటుంబంలో ఎంత మంది ఉన్నా 20కిలోల బియ్యం ఇచ్చేవారని, కానీ తాము మాత్రం కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి ఐదు కిలోల చొప్పున ఇచ్చాయని తెలిపారు. అలాగే ఈనాడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో పెట్టిన పథకంలో లబ్ధిదారు కనీసం 20రోజులు ఉపాధి హామీ పనికి వెళ్లాలని నిబంధనలు పెట్టి గ్రామానికి 20నుంచి 30మందిని మాత్రమే ఎంపిక చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఓట్ల కోసం నోట్ల కట్టలతో వచ్చే మంథని ఎమ్మెల్యే నీతిని సమాజం, ప్రజలు గమనించాలని, మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. తాము అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే పోరాటం చేస్తామని, ఎన్ని కుట్రలు,కేసులు పెట్టినా తాము వెనకడుగు వేసేప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏగోళపు శంకర్ గౌడ్, తగరంశంకర్ లాల్, ఆరేపెల్లి కుమార్, కాయితి సమ్మయ్య, ఆకుల రాజబాబు, పుప్పాల తిరుపతి, కనవేణ శ్రీనివాస్ యాదవ్, జంజర్ల శేఖర్, మంతెన లక్ష్మణ్, బడికిల శ్రీనివాస్, ఎరుకల రవిలతోపాటు బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దిగాలుగా పల్లీ రైతులు

మహబూబ్ నగర్ : తిను బండారమైన వస్తువైనా ఏదైనా తయారుచేసిన ఆ వస్తువు డిమాండ్ ను పరిగణలోకి తీసుకుంటూ ధరను నిర్ణయించడం తయారీదారుడి హక్కుగా పరిగణిస్తాం. ఇది నిజం కూడా ఇది అందరూ ఒప్పుకుంటారు. ఒక్క రైతు విషయంలో మాత్రం పండించిన పంటకు వ్యాపారస్తులు ధనం నిర్ణయిస్తారు. మార్కెట్లో తయారుచేసిన వ్యక్తికి హక్కు ఉంది.అవసరం ఉంటే కొనండి... లేదంటే మానేయండి అనే విధంగా వివిధ వ్యాపారాల్లో వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఒక్క రైతు విషయానికి వస్తే మాత్రం మీరు పండించిన పంటకు ధర గింతే ? మీకు ఇష్టమైతే ఇవ్వండి లేదంటే తీసుకుపోండి ? అనే విధంగా వ్యాపారస్తులు రైతులతో వాదిస్తున్న దాఖలాలు లేకపోలేదు. నాలుగు నుంచి ఆరు మాసాలు శ్రమించి పండించిన పంట దిగుబడి అంతంత మాత్రమే ఉండి ధరలు కూడా లేకపోవడంతో వేరుశనగ రైతు కన్నీటి పర్వతమవుతున్నారు. రాత్రి పగలు శ్రమించి పండించిన వేరుశనగకు ఆశించిన మేరకు ధరలు లేకపోవడంతో రైతుల ఆవేదన అంతా ఇంతా కాదు. పల్లి కొనుగోలు చేయు సమయంలో అధిక ధరకు విక్రయించిన వ్యాపారస్తులు, రైతు విక్రయించినప్పుడు వ్యాపారస్తులు కొనే సమయంలో మాత్రం ధర ఎందుకు లేదని రైతుకు ఎప్పటికీ దొరకని సమాధానంగా ప్రశ్న మిగిలిపోతుంది. మహబూబ్ నగర్ మార్కెట్ యార్డ్ కు చాలా ప్రత్యేకత ఉంది. జిల్లా నలుమూలల నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి అతేదికంగా పలి ఈ మారెట్ యార్ కు చేరుకుంటుంది. రోజు దాదాపు 5000 క్వింటాళ్లు పల్లి ప్రస్తుతం వస్తుంది. మంగళవారం మొత్తం 4848 పల్లి మార్కెట్ కు చేరుకుంది.అత్యధిక ధర 6526 రాగ అత్యల్పంగా దాటిన కేవలం అతి తక్కువ పనికి మాత్రమే రూ 3506 ధర రావడం జరిగింది. అత్యధికంగా పెద్ద మొత్తంలో కొనుగోలు చేయుచున్న పల్లికి రూ 3500 నుంచి రూ 5 వేల మధ్య మాత్రమే ధర పలుకుతుంది. తక్కువ స్థాయిలో మాత్రమే రూ 6600 వరకు క్వింటాల్ కు ధర పలుకుతుంది. దీంతో రైతన్న పెట్టుబడి కూడా రావడం లేదని, ఇలా అయితే ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పంటను పండిస్తారు... వ్యాపారస్తులు ఎంత చెబితే అంతకు అమ్ముకుంటారు... ఇది మా కర్మ ఇంకా ఏం చేస్తాం అనుకుంటూ వెళ్లిపోతారు.. ఈ దృశ్యాలు, ఆవేదన శ్రమించి పండించిన పంట విక్రయించిన ప్రతిసారి రైతులు కలత చెందుతున్నారు. పల్లి కొనుగోలు చేయుసమయంలో అన్ని విత్తనాలు అందుబాటులో ఉంచిన మాదిరిగానే, పల్లి విత్తనాలు కూడా ప్రభుత్వం అందుబాటులో ఉంచి తక్కువ ధరకు నాణ్యమైన విత్తనాలు అందిస్తే మేలు జరుగుతుందని రైతులు కోరుకుంటున్నారు.ఒక పల్లె విషయానికి వస్తే మాత్రం ప్రభుత్వము పల్లి విత్తనాలను అందించడం లేదనే ఆవేదన రైతుల్లో ఎంతో ఉంది. దీంతో వ్యాపారస్తులు దగ్గరనే వివిధ పేర్లతో లభించే పల్లి విత్తనాలను కొనుగోలు చేసి, అత్యధిక పెట్టుబడి పెట్టి సాగు చేస్తే దిగుబడి రాకపోవడంతో పాటు తీవ్రంగా నష్టపోయే అవకాశాలు రైతులకు మెండుగా ఉన్నాయి.

## వృద్ధులకు వైద్యం, ప్రయాణాలలో రాయితీలు కల్పించాలి

హైదరాబాద్ : సీనియర్ సిటిజన్లకు ప్రస్తుతం ఉన్న టికెట్ రాయితీని రైల్వే శాఖ రద్దుచేసింది. కేవలం కింది బెర్త్ మాత్రమే కేటాయిస్తోంది. జనరల్ టికెట్ మినహా స్లీపర్, ఆపై తరగతులకు కనీసం కొంత శాతాన్ని ఇవ్వడం సీనియర్ సిటిజన్లను గౌరవించడమే.కాని 60-70 ఏళ్ల వాళ్ల ప్రయాణాలు తక్కువ ఉంటాయి. 70 దాటితే అవి చాలా అరుదు. వయస్సు మీరిన వారి వల్ల ఉత్పాదక ఉండదనే ఆలోచన సరైనది కాదు. పెన్షనర్లు ప్రభుత్వ సర్వీసులో ఉన్నప్పుడు అన్ని పన్నులు ప్రభుత్వానికి చెల్లించారు. ఇప్పుడు ఆరోగ్య బీమా వంటి పన్నులు చెల్లిస్తున్నారు. ఈ స్థితిలో పెన్షన్ అన్ని అవసరాలకు సరిపోదు. ఈ పరిస్థితులను ప్రభుత్వం వాస్తవ దృష్టితో చూసి, తగిన రక్షణ కల్పించడం భావ్యం. వృద్ధులకు వీలైనంత వరకు వైద్యం, ప్రయాణాలలో ఏదో విధమైన రాయితీ అత్యవసరం.

## రిజర్వాయర్ల కెనాల్ భూసేకరణ వేగవంతం చేయాలి

సిద్దిపేట : రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ రిజర్వాయర్ల డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ రిజర్వాయర్ డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణ ప్రక్రియ గూర్చి ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిజర్వాయర్ కెనాల్ గురించి పూర్తి వివరాలను కలెక్టర్ కి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి నీటిని పంపిణీ ప్రక్రియ కు సంబంధించిన మెజర్ కెనాల్ పనులు దాదాపు పూర్తయిన మైనర్ మరియు సబ్ మైనర్ కెనాల్ యొక్క భూసేకరణ ప్రక్రియ పూర్తి అయితే జిల్లాలో ఆయకట్టు గణనీయంగా పెరిగే ఆస్కారం ఉందని తెలిపారు. భూసేకరణ అనేది ఆయా గ్రామాల్లో ఒక్కో కారణం చేత అడ్డంకులు ఎదురవుతున్నందున్న అన్ని విషయాలను నోట్ చేసుకుని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు పీల్డులో ఒక ప్రక్కా ప్రణాలికతో వెళ్లాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కెనాన్ నిర్మించేందుకు కావలసిన భూసేకరణ వివిధ మండలాల వారీగా మండల రెవెన్యూ, ఇరిగేషన్ ఒక టీం గా ఏర్పడి ఆయా గ్రామాల్లో కాలువల భూసేకరణ వేగవంతంగా జరపాలి. కాలువలో వల్ల జరిగే ప్రయోజనాలను వివరిస్తూ భూసేకరణ జరపాలని అధికారులు ఆదేశించారు.

## బోర్లు, మోటార్లు మరమ్మత్తులు చేయండి

తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో త్రాగునీరు అందించే బోర్లు, మోటార్లు మరమ్మత్తులు చేసి ప్రజలకు సమృద్ధిగా నీరు అందించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో 48, 49 వార్డులైన జీవకోన, రాజీవ్ గాంధీ కాలని, రాఘవేంద్ర కాలని, లెప్రసి కాలని, కూరపాటి లే ఔట్ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు అన్నా అనిత, అన్నా సంధ్య, అనిల్ కుమార్, ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి తనిఖీలు చేశారు. పలు చోట్ల నీరు రావడం లేదని, పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా బోర్లు, మోటార్లు మరమ్మత్తులు చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే మురుగు కాలువలు లేకుండా ఉన్న ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసేందుకు, మరమ్మత్తులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. శ్మశానం శుభ్రంగా ఉంచాలని, గేట్ ఏర్పాటు చేసి ఆకతాయిలు రాకుండా పటిష్ట ఏర్పాట్లు చేయిస్తామని అన్నారు. రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చేలా, బహిరంగ మూత్ర విసర్జన చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

## ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో

న్యూఢిల్లీ : మరో వారం రోజుల్లో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి ఈ క్రమంలో పార్టీలు హోరా హోరిగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా పార్టీలు ప్రజలకు తాయిలాలు ఎర వేస్తున్నారు. అధికారంలోకి వస్తే తామేం చేస్తామో చెబుతూ ప్రజలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు నెలవారీ భత్యం 2,500 మరియు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను హామీ ఇచ్చింది. అదనంగా, ఢిల్లీ నివాసితులకు 25 లక్షల విలువైన వైద్య చికిత్సను ఉచితంగా అందిస్తామని కాంగ్రెస్ ప్రతిజ్ఞ చేసింది. యువ ఓటర్లను ఆకర్షించ డానికి, ట్రైనీలకు నెలవారీ 8,500 స్టైఫండ్‌తో పాటు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో ఒక సంవత్సరం అప్రెంటిస్‌షిప్ ఇస్తామని పార్టీ హామీ ఇచ్చింది. నగరం అంతటా 100 ఇందిరా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది, కేవలం 5కే భోజనం అందిస్తామని చెబుతోంది.ఢిల్లీతో పాటు ఆ పార్టీ అధికారంలో ఉన్న ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పాలనా రికార్డును మేనిఫెస్టో ప్రతిబింబిస్తోందని రాజ్యసభ ఎంపీ అజయ్ మాకెన్ అన్నారు. మేము వాగ్దానాన్ని అందజేస్తాము. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ గౌరవించింది.మరియు ఢిల్లీలో కూడా అదే చేస్తుంది అని ఆయన నొక్కి చెప్పారు. 500 రూపాయల సబ్సిడీతో కూడిన ఎల్‌పిజి సిలిండర్‌లు మరియు కుటుంబాలకు ఉచిత రేషన్ కిట్, ఇందులో 2 కిలోల చక్కెర, 1 కిలో వంట నూనె, 6 కిలోల పప్పులు మరియు 250 గ్రాముల టీ ఆకులను కూడా కాంగ్రెస్ హామీ ఇచ్చింది.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కవరేజీకి మరియు అర్హులైన కుటుంబాలకు ఉచిత రేషన్ కిట్‌ల పంపిణీకి కాంగ్రెస్ హామీ ఇచ్చింది. 22 ఫోకస్ ఏరియాల చుట్టూ రూపొం దించబడిన మేనిఫెస్టోను ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్‌తో కలిసి ప్రారంభించారు. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు ఒకే దశలో ఫిబ్రవరి 5న జరుగుతాయి ఓట్ల లెక్కింపు మరియు ఫలితాలు ఫిబ్రవరి 26న జరగనున్నాయి.

## కొత్త బస్ స్టాండ్‌లో పోలీస్ అవుట్ పోస్ట్ ప్రారంభం

పశ్చిమగోదావరి : భీమవరంలో మహిళల భద్రత మరియు దొంగతనాలను అరికట్టడం కోసం తీసుకునే చర్యలలో భాగంగా భీమవరం క్రొత్త బస్ స్టాండ్ లో నూతన పోలీస్ అవుట్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ మహిళ భద్రతే ధ్యేయంగా భీమవరం క్రొత్త బస్ స్టాండ్ లో నూతన పోలీస్ అవుట్ పోస్ట్ ను ప్రారంభించడం జరిగిందని ఈ పోలీస్ అవుట్ పోస్ట్ లో 24 గంటలు పోలీసులు పని చేసేలా ఏర్పాట్లు చేసామని, అంతే కాకుండా అను నిత్యం ప్రజలకి, బస్ స్టాండ్ లోని ప్రయాణీకులకు అందుబాటులో ఉండే విధంగా పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేసామని, మహిళలు మరియు కాలేజీ యువతులను ఈవ్ టీజింగ్ బారి నుండి కాపాడేందుకు, మరియు ఏవిధమైన దొంగతనాలు, ఏవిధమైన గంజాయి రవాణా మరియు అమ్మకం జరకుండా ఉండేదుకు బస్ స్టాండ్ పరిసరాలలో హెచ్.డి సి.సి కెమేరాతో సహా మొత్తం 17 సి.సి కెమేరాలు ఏర్పాటు చేసామన్నారు. అంతేకుకండా నేరాలను అదుపు చేయడంలో భాగంగా ప్రజలకు అవగాహనాబ్ కల్పించడం కోసమని భీమవరం పట్టణంలో మరియు క్రొత్త బస్ స్టాండ్ పరిసరాలలో ప్రకటనల రూపంలో బ్యానర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళల భద్రతే మొదటి ప్రాధాన్యతగా నేరాలను అదుపుచేయడం, గంజాయిని పూర్తిగా నిర్మూలించడం కోసం అహర్నిశలు పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు పని చేస్తున్నారని తెలియజేసారు. ఈ సందర్భంగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేయడం మరియు పోలీస్ అవుట్ పోస్ట్ ను ఆధునీకరించడం లో ప్రముఖ పాత్ర వహించిన భీమవరం డి.ఎస్.పి జయ సూర్యని, భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.నాగరాజుని మరియు ఎస్సై బి.వై కిరణ్ కుమార్ని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అభినందించారు.

# గులాబీ బ్యాక్ స్టెప్ ఎందుకో?



హైదరాబాద్ : ఉద్యమకాలం నుంచి.. నేటిదాకా, ఎన్నికలేవైనా, ఉప ఎన్నిక ఏదైనా.. పోటీకి సై అంటూ దూకుడుగా ముందుకొచ్చే గులాబీ పార్టీ.. మొన్నటి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత.. ధోరణి మార్చేసినట్టు కనిపిస్తోంది. ఆచితూచి అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే తీవ్రస్థాయిలో పోరాటం చేస్తూ.. మరోసారి శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్న బీఆర్ఎస్ పెద్దలు.. త్వరలో జరుగునన్న ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో మాత్రం.. ఎటూ తేల్చలేకపోతున్నారు. ఏ ఎన్నికలైనా సవాల్‌గా తీసుకుని పోరాడే తెలంగాణ భవన్ ఉరఫ్ బీఆర్ఎస్ భవన్.. కీలకమైన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదలైనా కామ్‌గానే ఉంది. పోటీకి దూరమన్నట్టుగా పార్టీ శ్రేణులకు సంకేతాలు పంపుతోంది. ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై ఇప్పటికే ప్రధాన పార్టీలు దృష్టి పెట్టాయి. అయితే, మొన్నటి దాకా రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ మాత్రం ఈ ఎన్నికలకి దూరంగా ఉండే అవకాశాలు కనబడుతున్నాయి. ఇప్పటికే పలువురు అశావాహులు సొంతంగా ప్రచారం నిర్వహిస్తున్నా.. పార్టీ నుంచి మాత్రం ఎక్కడా అధికారిక సమావేశం జరగలేదు. ఉత్తర తెలంగాణలో 40 నియోజకవర్గాలను కవర్ చేసే ఈ ఎమ్మెల్సీ స్థానంలో.. బీఆర్ఎస్‌కు గట్టిపట్టే ఉంది. ప్రతీ ఎన్నికల్లో కారు దూకుడు.. ఒక రేంజ్‌లో కనిపించేది. ఒకరకంగా చెప్పాలంటే పార్లమెంటు ఎన్నికల తరువాత తెలంగాణలో ఇది అత్యంత కీలకమైన ఎన్నికగా చెప్పొచ్చు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుల నియోజకవర్గాలు సైతం.. ఈ ఎమ్మెల్సీ పరిధిలోనే ఉన్నాయి. అయినా సరే, పోటీ విషయంలో మాత్రం ఆ పార్టీ స్పష్టత ఇవ్వడం లేదు.ఇప్పటికే భారతీయ జనతా పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. కాంగ్రెస్ కూడా అన్నివిధాలా సన్నద్ధమవుతోంది, రేపోమాపో అభ్యర్థిని ప్రకటించి కార్యక్షేత్రంలోకి దిగబోతోంది. అయితే, బీఆర్ఎస్‌లో మాత్రం చడీచప్పుడు లేదు. నామమాత్రపు చర్చ కూడా పార్టీలో జరగడం లేదంటే.. ఈ ఎన్నికల్లో గులాబీ దళం పోటీకి దూరంగా ఉండబోతోందని స్పష్టమవుతోంది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు కూడా.. మాటవరసకైనా ఎమ్మెల్సీ ఎన్నికల ఊసెత్తలేదు. నేతలతోనూ చర్చించలేదు. అశావాహులు తనను కలిసి, అవకాశం ఇవ్వాలని కోరినా, ఎలాంటి సమాధానం ఇవ్వలేదట. ఈ మూడు స్థానాల పరిధిలో.. బీఆర్ఎస్‌కు భారీగా ఆశావహులున్నారు. వేల సంఖ్యలో మద్దతుదారులు ఉన్నారు. మరి, పార్టీ పోటీకి దూరంగా ఉంటే.. వాళ్లంతా ఎవరికి మద్దతు ఇవ్వాలో తెలియని పరిస్థితి. మద్దతుదారులు ఓకే.. ఆశావహుల పరిస్థితే అగమ్యగోచరంగా మారేలా ఉంది. పార్టీ హైకమాండ్ సంకేతాలతో కొందరు సైలెంట్‌గా ఉంటే.. మరికొందరు మాత్రం ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. పార్టీ ఇన్వాల్వ్‌మెంట్ లేకుండానే.. ఎన్‌రోల్‌మెంట్ చేయించారు. అయితే, వరుస పోరాటాలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న బీఆర్ఎస్.. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెనకడుగు వేయడం ఆ పార్టీ శ్రేణుల్ని తీవ్రంగా నిరుత్సాహపరుస్తోందట. దూకుడు మీదున్నప్పుడు సడెన్‌గా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పార్టీకి మైనస్ అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఓడినా, గెలిచినా? పోటీచేసి తీరాలని మెజార్టీ నేతలు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కచ్చితంగా ప్రభావం చూపుతాయి. కాబట్టి, గెలిచి తీరాలన్న సంకల్పంతో కాంగ్రెస్, బీజేపీలు పనిచేస్తున్నాయి. మరి, పోటీ విషయంలో బీఆర్ఎస్ వెనక్కి తగ్గడం నిజమే అయితే.. ఆ పార్టీ మంచి అవకాశాన్ని వదులుకున్నట్టేనన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది. రెండు జాతీయ పార్టీలు సై అంటుంటే.. రాష్ట్రంలో బలమైన ఒకేఒక్క స్థానిక పార్టీ బీఆర్ఎస్ మాత్రం నై అంటుండటం ఆసక్తి రేపుతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## ఖైదీలకు ఉపాధి - జైలుకు ఆదాయం

కరీంనగర్ : పూజలకు ఉపయోగించి పూలు, వాడిపోయి పనికిరాని పూలు సువాసనలు వెదజల్లే అగరుబత్తులుగా మారుతున్నాయి. పుష్పాలతో అగరుబత్తీలు తయారు చేసే సరికొత్త ఒరవడికి జైళ్ల శాఖ శ్రీకారం చుట్టింది. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో వాడిన పూలతో అగరబత్తులు తయారు చేయాలని జైళ్ల శాఖ సంకల్పించి ప్రయోగాత్మకంగా కరీంనగర్ జిల్లా జైలులో ప్రారంభించారు.తయారు చేస్తున్న అగరు బత్తుల తయారీకి వాడిన పూలు, ఇతర పదార్థాలు వాడుతున్నారు.

అత్తుక్కోవడానికి యారయార పౌడర్, మండడానికి రాళం పొడి (కర్పూరం పొడి), చెక్కపొడి, పూలను ఎండబెటి పౌడర్ కలుపుతున్నారు. ఖైదీలతో మ్యానువల్ మిషన్ ద్వారా రోజుకు 2500 నుంచి 3000 వరకు అగరుబత్తులు తయారు చేయిస్తున్నారు. భవిష్యత్తులో ఆర్డర్లు పెరిగితే ఆటోమేషన్ మిషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలని జైళ్ల శాఖ భావిస్తుంది. జైలుతో తయారు చేసే ప్యాకెట్ లో 65 నుంచి 70 అగరుబత్తులు ఉంటుండగా, ప్యాకెట్ ధర రూ.50 ఉంటుందిజైళ్లశాఖ ఆధ్వర్యంలో ఉత్పత్తి అవుతున్న వస్తువులలో రసాయనాలు వాడకుండా సహజసిద్ధంగా తయారు చేస్తుండడంతో చాలా మంది వాడుతున్నారు. అగరుబత్తులు కూడా రసాయనాలు, ఇతరత్రా ఏమీ కలపకుండా ఆలయాల్లో పూజకు వినియోగించిన పూలను సేకరించి వాటితో తయారు చేస్తున్నారు. వాడిన పూలను ఎండబెట్టి, పొడి చేసి వాటితో సహజమైన పదార్థాలు కలిపి అగరబత్తులు తయారు చేస్తున్నారు. ఆలయాల నుంచి పూల సేకరణకు దేవాదాయశాఖ నుంచి అనుమతి తీసుకోనున్నట్లు తెలిసింది.ఇటీవల కరీంనగర్ జైలు సందర్శనకు వచ్చిన జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా అగరుబత్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ పమేలా సత్పతికి జైలులో తయారైన అగరుబత్తులు అందజేశారు. వీటిని మార్కెట్ లో ప్రవేశపెట్టడంతో పాటు ఇతర జైళ్లలోనూ అగరుబత్తుల తయారీ కేంద్రాలు ప్రారంభిస్తామని, వీటికి మంచి డిమాండ్ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇప్పటికే విద్యాసంస్థలకు బెంచీలు, డెస్క్ లు, షాంపులు, సబ్బులు, ఫినాయిల్, ఇంట్లో ఉపయోగపడే వస్తు సామగ్రి, తదితర వస్తువులను జైళ్ల శాఖ ఖైదీలతో తయారు చేయిస్తుంది. కరీంనగర్ తో పాటు అన్ని జైళ్లలో వస్తువుల తయారీతో పాటు పెట్రోల్ బంక్ నిర్వహిస్తూ ఖైదీలకు ఉపాధి చూపించడంతో పాటు ఆదాయం సమకూర్చుకుంటుంది. మార్కెట్లో లభించే వస్తువులతో పోల్చితే తక్కువ ధర ఉండడం, నాణ్యత పాటించడంతో జైళ్లలో తయారైన వస్తువులకు డిమాండ్ పెరుగుతుంది. స్థానిక ఆలయాల్లో పూజలకు ఉపయోగించిన వాడిపోయిన పూలను సేకరించి ఎండబెట్టి, సహజ సిద్ధమైన పదార్థాలు కలుపుతూ అగర్ బత్తులు తయారు చేస్తుండడంతో ఆధరణ లభిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.

## చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలి

రాజన్న సిరిసిల్ల : చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని వ్యవసాయ సహకార మరియు చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. సెస్, చేనేత శాఖ అధికారులతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్, సిరిసిల్ల సెస్, నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను రైతులకు, పవర్ లూమ్ పరిశ్రమకు అందించాలని సెస్ అధికారులను మంత్రి ఆదేశించారు. అదనంగా ట్రాన్స్ ఫార్మర్లను అందుబాటులో ఉంచుకొని, సమస్య వచ్చిన వెంటనే మార్చి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ నియమాల ప్రకారం సంస్థను నడిపించాలన్నారు. సంస్థ సిబ్బంది ప్రజాప్రతినిధులను కలుపుకొని వారి సూచనల మేరకు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. చేనేత జౌళి శాఖ: చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలన్నారు.ఈ పథకమును త్వరితగతిన అమలు చేయుటకు నేత కార్మికులకు అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మరమగ్గాల యూనిట్లకు 25 హెపి వరకు 50% విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలని,యారన్ డిపో ద్వారా ఆసాములకు మాత్రమే నూలు పంపిణీ చేయాలని ఆదేశించినారు.ఆసాములకు నూలుకు అవసరమగు పెట్టుబడిని బ్యాంకుల ద్వారా అందజేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. యారన్ డిపో లో నూలు స్టాకులను పెంచి నూలు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. జి ఓ ఎం ఎస్. ఔనీ. 18.03.2024 ప్రకారము ఏ ఏ శాఖలు ఇప్పటిదాకా తమకు కావాల్సిన వస్త్ర ఇండెట్లు టెస్కోకు సమర్పించడం లేదో ఆయా శాఖలు మీద చర్యలు తీసుకొనుటకు,చేనేత సహకార సంఘాలకు మరియు పవర్ లూమ్ సంఘాలకు టెస్కో ద్వారా చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

# కమలం.. అదిరిపోయే వ్యూహం..

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తుంది. రాష్ట్రంలో రోజు రోజుకీ బలం పెంచుకుంటోంది. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 40 స్థానాలు గెలుచుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన చెప్పుకోదగ్గ స్థానాలు దక్కలేదు. ఆ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసారిగా పార్టీ పుంజుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఐదు నుంచి ఆరు స్థానాలతో గెలిచే అవకావముంటుందని చాలా మంది రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే బీజేపీ ఎనిమిది స్థానాలు సాధించి ప్రజలు మద్ధతు తమ వైపు ఉందని ప్రూఫ్ చేసుకుంది ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు చెరో ఎనిమిది ఎంపీ సీట్లు గెలుచుకున్నాయి. అయితే అప్పటి నుంచి బీజేపీ ప్రజల్లోకి వెళ్లేందుకు గట్టిగా ప్రయత్నిస్తోంది. ఇతర పార్టీల కార్యకర్తలను పెద్ద ఎత్తున బీజేపీలో చేర్చుకుంటుంది. త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలనే గెలివాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ల సారథ్యం లో బీజేపీ నేతలు జనాల్లోకి పార్టీ తీసుకెళ్లేందుకు శ్రమిస్తున్నారు. త్వరలో జరగబోయే శాసనమండలి, గ్రామ పంచాయతీ ఎన్నికలనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్తున్నారుశాసనమండలిలో బలం పెంచుకునేలా బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. త్వరలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ స్థానాలకు కైవసం చేసుకునేందుకు పార్టీ నాయకులను, కార్యకర్తలను సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ సెగ్మెంట్లకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్, ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందనే ప్రచారాన్ని మొదలుపెట్టింది. మంచి అవకాశాన్ని వదులుకోవద్దని పార్టీ కార్యకర్తలు, నాయకులతో చెప్పుకొస్తుంది.మూడు చోట్ల అభ్యర్థులను గెలిపించేలా శాయశక్తులా కష్ట పడాలని అధిష్టానం కోరుతున్నది. అంతే కాకుండా వారం రోజుల్లో ప్రచార కమిటీలు, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా బాధ్యులను నియమించుకునేందుకు కసరత్తు కూడా ప్రారంభించనుంది. కాగా.. పార్టీ తరఫున ఇప్పటికే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పులి నరోత్తం రెడ్డి, కరీంనగర్- నిజామాబాద్ ఆదిలాబాద్- మెదక్ టీచర్ సెగ్మెంట్ కు ముల్క కొమురయ్య పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. అభ్యర్థులంతా తమ నియోజకవర్గాల పరిధిలో ప్రచారం మొదలుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే.. టీచర్లు, గ్రాడ్యుయేట్లతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఇప్పటికే బీజేపీ అభ్యర్థుల విజయం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికే పలు సార్లు బీజేపీ సమావేశాలు నిర్వహిస్తుంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్లతో సమావేశించింది. బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖ తివారీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేదంర్, కాసం వెంకటేశ్వర్లు, మనోహర్ రెడ్డి, గరికపాటి మోహన్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, తదితర కీలక నాయకులతో సమావేశం నిర్వహించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు చోట్ల అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యంతో బీజేపీ ముందుకెళ్తోంది.

# హైవోల్టేజ్ పొలిటికల్ హీట్





హైదరాబాద్ : తెలంగాణ గట్టుపై ఇంట్రెస్టింగ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. ఏడాది కాలంగా నడుస్తోన్న ట్రయాంగిల్ పొలిటికల్ ఫైట్‌లో భాగంగా ప్రతీ టాపిక్ ను టాక్ ఆఫ్ ది స్టేట్‌గా మార్చేస్తున్నారు నేతలు. ఇప్పుడు లేటెస్ట్‌గా గద్దర్‌కు పద్మ అవార్డుపై నైజాం గడ్డ మీద హైవోల్టేజ్ పొలిటికల్ హీట్ కొనసాగుతోంది. గద్దర్ కు ఎందుకు పద్మ అవార్డు ఇవ్వరంటూ కేంద్రాన్ని..సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తే.. సెంట్రల్ మినిస్టర్ బండిసంజయ్ సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చి తూటా పేల్చేశారు.గద్దర్‌కు అవార్డు ఎలా ఇస్తాం..ఆయన మావోయిస్ట్ భావజాలం ఉన్న వ్యక్తి, ఎంతోమంది చావులకు కారణమయ్యాడు అంటూ బాంబ్ పేల్చారు. బరాబర్ నక్సలైట్ భావజాలం ఉన్న గద్దర్‌కు అవార్డు ఇచ్చేదే లేదంటూ తేల్చి చెప్పారు. దీంతో గద్దర్ సెంట్రిక్‌గా బండి సంజయ్ కామెంట్స్ బేస్‌గా తెలంగాణ రాజకీయం రసవత్తరంగా మారుతోంది.గద్దర్‌కు పద్మ అవార్డుల పై బండి సంజయ్ వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా కంటిన్యూ అవుతున్నాయి. సీఎం రేవంత్‌కు కౌంటర్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే సంజయ్ మాట్లాడారా లేదా ఏదైనా వ్యూహం ఉందా అన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. నక్సలైట్ భావజాలం ఉన్న గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వబోమన్న సంజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అస్త్రంగా మలుచుకుంటోంది.గద్దర్‌కు అవార్డు ఇవ్వరు కానీ..వామపక్ష భావజాలం ఉన్న ఈటలకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ ఇస్తారు..పైగా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఈటల రాజేందర్ పేరును పరిశీలిస్తారా అంటూ ..హస్తం పార్టీల నేతలు గళమెత్తుతున్నారు. దీంతో గద్దర్‌కు పద్మ అవార్డు ఇష్యూ ఏమో గానీ..అటు ఇటు తిరిగి ఈటలకు బాణం ఎక్కుపెట్టినట్లైందన్న టాక్ వినిపిస్తోంది. రేవంత్ రెడ్డికి వ్యాఖ్యలకు సమాధానంగా బండి సంజయ్ మాట్లాడిన మాటలు..బీజేపీలోని ముఖ్యనేతకు తాకాయన్న చర్చ జరుగుతోంది.బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక కసరత్తు క్లైమాక్స్‌కు చేరింది. స్టేట్ ప్రెసిడెంట్‌గా ఈటల రాజేందర్ పేరు దాదాపుగా కన్ఫామ్ అయిందన్న టాక్ కూడా వినిపిస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఈటలకు గుచ్చుకుంటున్నాయట. అనుకోకుండానో.. లేక గద్దర్‌కు అవార్డు ఇవ్వబోమని చెప్పే ఫ్లోలోనో..నకలైట్ భావజాలం అని బండిసంజయ్ ప్రస్తావించడం ఈటలకు హెడెక్‌గా మారిందట. ఈటల రాష్ట్ర అధ్యక్షుడు కావడానికి ముందు నుంచి వస్తున్న అడ్డంకి ఆయన రాజకీయ నేపథ్యమే. అదే వామపక్ష భావజాలం. రాజకీయాల్లోకి వచ్చే కంటే ముందు ఈటల, ఆయన భార్య జమున ఖఊజాలో పనిచేశారని చెప్తుంటారు. దీన్నే సాకుగా చూపి ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు దక్కకుండా ఆర్ఎస్ఎస్ బ్యాగ్రౌండ్ ఉన్న నేతలు అడ్డుకుంటున్నారన్న ప్రచారం జరుగుతూ వస్తోంది. ఇదే టైమ్‌లో సంజయ్ పేల్చిన బాంబ్ ఇంటా..బయట పొగ లేపుతోందట. కాంగ్రెస్ ఈటల నేపథ్యాన్ని ప్రస్తావిస్తూ బీజేపీని, సంజయ్‌ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తుంటే..బండిసంజయ్ కాంగ్రెస్‌కు కౌంటర్ ఇచ్చే క్రమంలో.. ఈటలకు బాణం ఎక్కుపెట్టారన్న టాక్ వినిపిస్తోంది.సంజయ్ అనుకున్న లక్ష్యం నెరవేరిందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇప్పటివరకు సంజయ్ హిందువుల ఓటు బ్యాంక్ పోలరైజేషన్‌పైనే మాట్లాడుతూ వచ్చారు. ఇప్పుడు గద్దర్ విషయంలో చేసిన వ్యాఖ్యలు నక్సల్స్‌ను వ్యతిరేకించేవారిని తమవైపునకు తిప్పకునేలా ఉన్నాయని అంటున్నారు. చాలామంది కాంగ్రెస్ నేతల తండ్రులను నక్సల్స్ చంపారని చెబుతున్నారు.మంత్రి శ్రీధర్‌బాబు తండ్రి శ్రీపాదరావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి, ఆనాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి లాంటి నేతలు నక్సలైట్ల కాల్పుల్లో చనిపోయిన విషయం మర్చిపోవద్దంటున్నారు బీజేపీ నేతలు. కాంగ్రెస్ నేతలే కాదు..చాలా మంది అమాయకులు, హిందుత్వ భావజాలం ఉన్న వ్యక్తుల చావులకు కారణమైన..నక్సల్ భావజాలం ఉన్న గద్దర్‌కు పద్మ అవార్డు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు.సంజయ్ వ్యాఖ్యల వెనుక ఉన్న మర్మం ఏంటన్న దానిపై గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈటల రాజేందర్ రాష్ట్ర అధ్యక్షుడు అవ్వడాన్ని ఓ వర్గం బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారన్నది ఓపెన్ సీక్రెట్. ఆ నేతలకు ఇప్పుడు కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలు అస్త్రంగా మారాయి. వామపక్ష ఐడియాలజీ ఉన్న ఈటల రాజేందర్‌కు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఎలా ఇస్తారని పార్టీలో ఇంటర్నల్‌గా వాయిస్ వినిపిస్తున్న బీజేపీ నేతలకు, కాంగ్రెస్ నేతల టోన్ కూడా యాడ్ అవుతుందన్న చర్చ నడుస్తోంది.అయితే తాను చేసిన వ్యాఖ్యలు ఈటలకు తాకేలా ఉన్నాయన్న చర్చ నేపథ్యంలో బండిసంజయ్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గద్దర్ నక్సలైట్‌గా పనిచేశారని.. ఈటలది వామపక్ష భావజాలమని.. అవి రెండు వేర్వేరు అని చెప్పుకొస్తున్నారు సంజయ్. ఈటల రాజేందర్ మావోయిస్టు కాదని..కమ్యూనిస్టు భావజాలం వేరు..మావోయిస్టుగా చేయడం వేరని క్లారిటీ ఇస్తున్నారు.ఏది ఏమైనా సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా ఉన్నాయని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. గద్దర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు అటు రేవంత్ రెడ్డికి నేరుగా కౌంటర్ ఇవ్వగా ఇన్ డైరెక్ట్‌గా సొంత పార్టీలో అధ్యక్ష పదవి ఆశిస్తున్న ఈటలకు కూడా తాకాయని అంటున్నారు.

## పోలీస్ క్రీడల్లో రాణించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీలు

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసీపీలు మధుసూదన్, అనంతయ్య, జితేందర్ రెడ్డి రాణించారు. ఈ క్రీడల్లో బ్యాడ్మింటన్ క్రీడలో 55 వయస్సు విభాగం డబుల్స్ లో జితేందర్ రెడ్డి- మధుసూదన్ జోడి బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. బ్యాడ్మింటన్ 50 వయస్సు డబుల్స్ విభాగంలో జితేందర్ రెడ్డి- అనంతయ్య జోడి రజిత పతకాన్ని గెలుచుకున్నారు.టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీల్లో ఏసీపీలు మధుసూదన్- అనంతయ్య జోడీ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. బ్యాడ్మింటన్ లో జితేందర్ రెడ్డి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో పాటు జట్టు మేనేజర్ నాగయ్య ఏసీపీలకు అభినందనలు తెలియజేశారు.

### ఆర్చరీ, జూడో విభాగంలో..

**వేద న్యూస్, వరంగల్**



కరీంనగర్ జిల్లాలో ఈ నెల28 నుంచి జరుగుతున్న మూడవ తెలంగాణ పోలీస్ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025లో ఆర్చరీ విభాగంలో వరంగల్ కమిషనరేట్ నుంచి ఇండియన్ రౌండ్ కేటగిరీలో గైక్వాడ్ ఎస్సై అనిల్ కుమార్, ఎస్సై ముత్యం రాజేందర్, కానిస్టేబుల్ లక్కాకుల రాహుల్ కు మూడు స్వర్ణ పథకాలు, ఒక రజతం, ఒక కాంస్య పథకాలు గెలిచారు. ఈ సందర్భంగా రంగసాయిపేట ప్రాంతానికి చెందిన కానిస్టేబుల్ లకాకుల రాహుల్ రాష్ట్రస్థాయి ఆర్చరీ విభాగంలో కాంస్య పథకం రంగసాయిపేట ప్రాంతానికి చెందిన బొల్లపల్లి చంద్రశేఖర్ జూడో విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. వీరికి 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహా రాములు, సేవా సమితి గౌరవ సభ్యులు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఎంజీఎం సూపరింటెండెంట్‌ను సన్మానించిన డీఎంహెచ్‌వో

**వేద న్యూస్, ఎంజీఎం :**



ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంటీగా ప్రస్తుతం ఇన్చార్జీగా కొనసాగుతున్న డాక్టర్ కిశోర్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూర్తి స్థాయిగా గురువారం బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సాంబశివరావు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య వి.రామచంద్రం

**వేద న్యూస్, కేయూ :**



కాకతీయ విశ్వవిద్యాలయ నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య వి.రామచంద్రం ను నియమించారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, అడ్మినిస్ట్రేషన్ విభాగ సహాయ రిజిస్ట్రార్ సిహెచ్ ప్రణయ్ కుమార్ ఉత్తర్వులు జారీచేసారు. ఈ సందర్భంగా నూతనంగా నియమింపబడ్డ కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## డిప్యూటీ కమిషనర్‌కి శుభాకాంక్షలు

**వేద న్యూస్, కాశీబుగ్గ :**

కాశీబుగ్గ సర్కిల్ వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌గా ప్రసన్నరాణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ సర్కిల్ నెం వన్ లోని మినిస్టరియల్ స్టాఫ్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎండీ హబీబ్, సీనియర్ అసిస్టెంట్లు బొట్ల రమేష్,ఇస్రాయిల్, మహేశ్వరి, జూనియర్ అసిస్టెంట్లు హేమలత, సుజాత, ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్ చరణ్ కుమార్, చైన్మెన్ గాంత్, మరియు అటెండర్లు ప్రవళ్ళిక, ప్రతిమలు సెక్యూరిటీ గార్డ్ రవికుమార్ లు కంప్యూటర్ ఆపరేటర్లు ప్రవీణ్, సతీష్ ఉన్నారు.

## గుడుంబా పట్టివేత

**వేద న్యూస్, శాయంపేట:**



గుడుంబా తరలిస్తున్న ఇద్దరూ మహిళలని అరెస్టు చేసినట్లు శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు మండలంలోని కొప్పుల గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు మహిళలు అనుమస్పదంగా కనిపించగా తనిఖీ చేశారు. తనిఖీలో యురియా సంచులలో 50 లీటర్ల గుడుంబా తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసుకొని చట్ట రిత్యా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం

❑ **నరహరిశెట్టి రామకృష్ణ**

**వేద న్యూస్, శాయంపేట :**



శాయంపేట మండలంలోని తహరాపూర్ గ్రామంలో బిజెపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పుకుంటున్న ఆరు గ్యారెంటీల పథకాలు వట్టి డొల్ల పథకాలని, ఆరు గ్యారెంటీలో ఏ ఒక్కటి సరిగా అమలు కావడం లేదని ఆరోపించారు. మరీ ముఖ్యంగా ఈనెల జనవరి 26న గణతంత్ర దినోత్సవం నాడు నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని చాలా గొప్పగా గ్రామసభలు నిర్వహించారు కానీ అది నిజంగా పేద ప్రజల కొరకు అమలు చేసే పథకాలు కావని వారు కావాలని స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ఆడుతున్న ఎన్నికల డ్రామా మాత్రమే అని నిజంగా అమలు చేయాలని ఉద్దేశం ఉంటే భూపాల్ పల్లి నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల్లో పథకాలు అమలు చేసి చూపెడితే ప్రజలు నమ్ముతారని అన్నారు. మండలానికి ఒక రెవెన్యూ గ్రామాన్ని ఎంచుకొని ప్రజలను భ్రమపడేలా చేస్తున్నారు తప్ప వారికి పేద ప్రజలకు న్యాయం చేయాలని చిత్తశుద్ధి లేదని ఒకవేళ ఉంటే ప్రతి పథకానికి ఎన్నికల సమయంలో ఏ విధంగా అయితే అమలు చేస్తామని చెప్పారో ఆ విధంగా చేయాలి కానీ ఆ విధంగా కాకుండా ప్రతి పథకానికి కొరివిలు పెడుతున్నారని మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, కుక్కల మహేష్, భూత అధ్యక్షులు కుక్కల తిరుపతి, బండి ప్రవీణ్, నిమ్మల రాజకుమార్, కుక్కల రమేష్, రేణుకుంట్ల చిరంజీవి, రాస తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే యుద్ధమే..

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మిర్యాలగూడలో బీసీ భవన్ నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు స్థానిక ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అని హామీ ఇచ్చి నేటికి రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వకపోవడంతో పోటీ చేసే బీసీ అభ్యర్థులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని మండి పడ్డారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా బీసీలను బానిసలుగా చూస్తూ బిసి కులాలను అధికారానికి అభివృద్ధికి దూరంగా ఉంచి అణిచివేతకు గురి చేస్తున్నారని అన్నారు. బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న ప్రభుత్వాలపై యుద్ధం చేసే సమయం ఆసన్నమైందన్నారు. ఎన్నికల ముందు బీసీలపై కపట ప్రేమతో నటించి బీసీల ఓట్లు దండుకున్న తర్వాత బీసీలను పక్కకు నెట్టి వేస్తున్న రాజకీయ నాయకుల కు తగిన బుద్ధి చెప్పే విధంగా బీసీలు సిద్ధమై ఉన్నారని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం స్థానిక రిజర్వేషన్లు కల్పించకపోతే మాత్రం గ్రామ స్థాయి నుండి బీసీలు తిరగబడే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజ్, సిద్ధం రాజు, అంజి గౌడ్, గంగాధర్, భాస్కర్, ఉపేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పు చేస్తే చర్యలుండవా?

మొదటి పేజీ తరువాయి

ధ్రువపత్రాలు లేకుండానే తహశీల్దార్ లావణిపట్టా చేసినట్టు పేర్కొన్నారు. మడత ఉప్పల లక్ష్మి భర్త మడత కొమురయ్యకు 3.12 ఎకరాల భూమి ఉండగా, అది ఉమ్మడి ఆస్తి. 2020 ప్రాంతంలో కొమురయ్య మృతి చెందగా, తనకు ఉన్న భూమిని వారసులైన ఐదుగురికి పంపకాలు జరపాల్సి ఉంది. కాగా, కొమురయ్య చిన్న కుమారుడు మడత రామకృష్ణ తన పేరు మీదకు 1.20 ఎకరాలను రాయించుకున్నాడు. ఆ ల్యాండ్‌ను పొగాకుల లావణ్య పేరు మీదకు ఎలాంటి ఆధారాలు సమర్పించకున్నా తహశీల్దార్ పట్టా చేశారని మడత లక్ష్మితో పాటు కుటుంబ సభ్యులు ఆరోపించారు. 2021లో దీనిపై నర్సంపేట ఆర్డీవో విచారణ చేపట్టారు. కాగా, అప్పటికే నెక్కొండ తహశీల్దార్ ఆర్డీవోగా ప్రమోషన్ రావడంతో ఏటూరునాగారం వెళ్లారు. ప్రస్తుతం స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోగా పనిచేస్తున్నారు. బాధితుల ఫిర్యాదుపై మూడేండ్లు విజిలెన్స్ విచారణ పూర్తయి, సీసీఎల్ఏ స్వయంగా డీఎస్ వెంకన్నకు 2024 నవంబర్‌లో షోకాజ్ నోటీసులు అందజేశారు. పది రోజుల్లో వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. అయితే, సదరు అధికారి వివరణ ఇచ్చారా?.. లేదా? అనేది తెలియదు. అసలు ఆ ఆఫీసర్‌ను వెనక ఉన్నదెవరు.. ఆరోపణలపై విచారణకు ఇంత కాలం తాత్సారం చేయడంలో అర్థముందా? అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రెవెన్యూ, విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ చేసిందని, చట్ట విరుద్ధంగా సదరు అధికారి విరాసత్ చేసినట్టు నిర్ధారించిందని మడత లక్ష్మీ కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. జీ.వో.ఆర్టీ.నం.439 పేరుతో రెవెన్యూ విజిలెన్స్ ఆర్డర్ కాపీ 2024 నవంబర్ 19న వచ్చిందని వెల్లడించారు. చట్టవిరుద్ధంగా విరాసత్ చేసిన సదరు అధికారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులను మడత లక్ష్మీ కుటుంబ సభ్యులు అభ్యర్థిస్తున్నారు. వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) ఈ ఫిర్యాదుపైన లోతుగా, వేగంగా విచారణ చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## బీసీ గర్జనను విజయవంతం చేయండి

**వేద న్యూస్, శాయంపేట:**



ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బీసీ గర్జన విజయవంతం చేయాలని మండలంలోని బీసీ కులాలు అందరికీ పిలుపునిస్తు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలి.అని బీసీలకుసమితి రాష్ట్ర వ్యవస్థాపక నాయకుడు తెలంగాణ కొమురయ్య అన్నారు. కులగనన ప్రకారం రిజర్వేషన్ పార్లమెంటులో కల్పించాలన్నారు. బీసీ రిర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలలో కులగనన ప్రాకారం రిజర్వేషన్ల అమలయ్యాక స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వించాలని డిమాండ్ చేశారు. బీసీలు రాజ్యాధికారానికి ఎదగాలని బీసీలు అందరూ వచ్చి పోరాటం చేసి బీసీ సంఘాలు బీసీ కులాలు రాజకీయ పార్టీ లలో ఉన్న బీసీ నాయకులందరూ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఏకమై బీసీ రాజ్యాధికారానికి పోరాటం చేసి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని అన్నారు. బీసీ రాజ్యాధికార బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులు ఉప్పు నరసయ్య, జై,అడుప మాడిశెట్టి చిరంజీవి, నాగల గాని వీరన్న, చింతల రవిపాల్, పరమేశ్వర్, మహేందర్, సారయ్య, రాము, పరమేష్, సాంబమూర్తి, రాజమౌళి, పరమాత్మ, రాకేష్ చేరాల, కోమటిరాజశేఖర్, ఒదేలు పాల్గొన్నారు.

# విద్యతోనే ముందడుగు

❑ **సైకాలజిస్ట్ డా:అశోక్ పరికిపండ్ల**

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**




విద్యతోనే ముందడుగు సాధ్యమని, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని సైకాలజిస్ట్ డా:అశోక్ అన్నారు. శుక్రవారం ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చిల్పూర్ కేజీబీవిలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డా. ఆడేపు రాజేంద్రప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఫలితాలను పెంపొందించుట కొరకు ఉచితంగా ప్రేరణ సదస్సులు నిర్వహించనున్నామని, విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. విద్యార్థులు చదువుకునే పద్ధతులు, భయాందోళనలు ఎలా ఎదుర్కోవాలి..? జీవితంలో కష్టాలు ఎలా ఎదుర్కోవాలి వంటి పలు పలాం శాలపై సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి, ఉపాధ్యాయ బృందం సోనీ, రాధిక, హేమలత, అరుణ, సరితలతోపాటు విద్యార్థిని లు పాల్గొన్నారు.

## కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్ కోర్సులపై కెరీర్ అవగాహన

**వేద న్యూస్, హైదరాబాద్ :**




గవర్నమెంట్ సిటీ కాలేజ్, హైదరాబాద్ కామర్స్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా "కెరీర్ అవగాహన - కంపెనీ సెక్రటరీ" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. విప్లవ దత్ శుక్ల అధ్యక్షత వహించారు. తన ప్రసంగంలో కంపెనీ సెక్రటరీ వంటి వృత్తి కోర్సులు కామర్స్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల కెరీర్ రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా అసోసియేట్ మెంబర్ అగర్వాల్ పాల్గొన్నారు. కంపెనీ సెక్రటరీ కోర్సు ద్వారా లభించే ఉద్యోగావకాశాలు, వృత్తి అభివృద్ధి, అంతర్జాతీయ ప్రాధాన్యత వంటి అంశాలపై విలువైన సమాచారాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఆయన ఆసక్తికరమైన సేషన్ విద్యార్థులను ప్రేరేపించింది. తదుపరి సెషన్‌లో విద్యార్థి కోఆర్డినేటర్ శ్రీ ఎం.బి. ప్రవీణ్ కుమార్ కంపెనీ సెక్రటరీ కోర్సు ప్రణాళిక, దాని ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఫ్యాకల్టీ సభ్యురాలు ఇఫాత్ ఉన్నీసా బేగంతోపాటు, డా. కే. మల్లికార్జునరావు (విభాగాధిపతి), డా. ఎస్. ఝాన్సీరాణి, డా. శిరీషా, లలిత, అరుణ, సత్యనారాయణ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతరకు నిధులు కేటాయించాలి

**సీఎం రేవంత్ రెడ్డికి నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి వినతి**

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**



సూర్యాపేట జిల్లాలో నిర్వహించే పెద్దగట్టు (గొల్లగట్టు) జాతరకు భారీగా నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి కోరారు. హైదరాబాద్లో సీఎంని కలిసి ఈ మేరకు విన్నవించారు. జాతరకు దేశవ్యాప్తంగా భారీ గా భక్తజనం తరలిరానున్న నేపథ్యంలో మౌలిక వసతులు, విద్యుత్ సౌకర్యం, తాగు నీరు తదితర ఏర్పాట్లు చేయనున్నారు.గత ప్రభుత్వాల హయాంలో తాత్కాలిక ఏర్పాట్లు చేసి చేతులు దులుపుకుంటున్నారు. కానీ ఈసారి శాశ్వత ప్రాతిపదికన పనులు చే యాలని సూచించారు. అవసరమైన చోట సీసీ రోడ్లు వేయాలని తెలిపారు. ఎంపీ రఘువీర్ రెడ్డికి యాదవ సంఘం నాయ కులు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారామ్ రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పెద్దగట్టు జాతరకు సౌకర్యాలు కల్పించేలా నిధులు విడుదల చేయాలని ఎంపీని కోరుతూ వినతి పత్రం సమర్పించడంతో వెంటనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పెద్దగట్టు జాతర కు నిధులు విడుదల చేయాలని కోరారు. అందుకు స్పందించిన సీఎం ఫిబ్రవరి 16 నుంచి పెద్దగట్టు జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాట్లకు కావాల్సిన నిధుల ప్రణాళికలను రూపొందిం చాలని అధికారులను ఆదేశించారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073